




ఎంఎల్ఎ ఇంటూరికి ధన్యవాదాలు




ప్రజాశక్తి-కందుకూరు: ఇటీవల కందుకూరు పెద్ద బజారులోని గాయత్రి జ్యూయలరీలో జరిగిన దొంగతనంలో దొంగలను 24 గంటల్లోపు అరెస్టు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి కందుకూరు ది బులియన్ మర్చంట్ అసోసియేషన్ తరపున బంగారు వ్యాపారస్తులు ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో ఎవరికీ ఏ కష్టం వచ్చినా అది తన సొంత కష్టంగా భావించి అండగా ఉంటానని ఎమ్మెల్యే అన్నారు. వ్యాపారస్తులందరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని విలువైన వస్తువుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ది బులియన్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి సుబ్బారాయుడు,ప్రధాన కార్యదర్శి తుమ్మపూడి సురేష్,కోశాధికారి కాకుమాని బ్రహ్మయ్య, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్, కోట కిషోర్,వేముల సుకుమార్ గుప్తా,తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో తమ్ముళ్ల మౌనరోధన..!

- ప్రాధాన్యత లేదంటూ ఆగ్రహం
- ఆరుచోట్ల ఇదే పరిస్థితి
- మౌనంగా పార్టీ సీనియర్లు

అధికార తెలుగుదేశం పార్టీలో మూడు నెలలు గడవకముందే తమ్ముళ్లు అలక పాన్పు ఎక్కుతున్నారు.. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న తమకు ఎంఎల్ఎలు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్ పరిధిలోని ఏడింటిలో నియోజ కవర్గాల్లో ఆరు చోట్ల ఇదే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆపార్టీ నేతలే అంటున్నారు.. కావలి నియోజకవర్గంలో మాలే పాటి సుబ్బానాయుడు బయటకు రావడంతో అసలు విషయం బయటకొస్తుంది. వైసిపి నుంచి వచ్చిన నేతలు తమ అనుచరులు, బంధువులు, తమ సన్నిహితులకు పెద్దపీట వేస్తూ.. ఎన్నో ఏళ్ల నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న మమ్మల్ని పట్టించు కోవడం లేదంటూ గగ్గోలు పెడుతున్నారు. పార్టీ సీనియర్ నేతలకు విషయం తెలిసినా మౌనంగానే ఉంటున్నారని చెబుతున్నారు. పరిస్థితి ఇలానే ఉంటే పార్టీకి నష్టం జరుగుతుందని మరికొందరు అంటున్నారు..



ఎంఎల్ఎ కావ్యకృష్ణారెడ్డి (ఫైల్)



టిడిపి నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

తెలుగుదేశం పార్టీలో ప్రత్యేక పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆందోళనలు, కేసులు, పెట్టించుకున్న నేతలు పార్టీ అధికారంలోకి రాగానే దూరంగా ఉంటున్నారని తెలుస్తోంది. బయట నుంచి వచ్చిన ఒకరో, ఇద్దరో నేతల ప్రభావం గతంలో ఉండగా, ప్రస్తుతం అన్ని చోట్ల అలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయి. జగన్ ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు పడ్డ నేతలు, కార్యకర్తలు ఇప్పుడు అవమానాలు ఎదుర్కొంటున్నారని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇలాంటి పరిస్థితులు ఆపార్టీలో కనిపిస్తుండగా తాజాగా కావలి విషయం బయటకు రావడంతో అందరూ మౌనం వీడాలనే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. దగదర్తి ప్రాంతానికి చెందిన మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబం ఎన్నో ఏళ్లుగా టిడిపిలో కొనసాగుతుంది. బీద మస్తాన్‌రావు, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి ఉన్నప్పుడు ఆ మండలంలో వారి ప్రభావం కనిపించేదని తెలుస్తోంది. ఎన్నికలకు ముందు మూడున్నరేళ్లపాటు పార్టీ అధ్యక్షుడిగా ఉండి, అనేక కేసులు పెట్టించుకున్నారు. ఓ దశలో ఆయనే అభ్యర్థిగాను ప్రచారం జరిగింది. కావ్య కృష్ణారెడ్డి రావడంతో అధిష్టానం ఆయనను పక్కన పెట్టింది. బ్యానర్లలో ఆయన ఫోటోను సైతం తొలగిస్తుండడంతో ఆపార్టీ జాతీయ నేత బీద రవిచంద్రకు చెప్పినట్లు సమాచారం. ఆయన సర్దు కోవాలని చెప్పినా మరింత ఎక్కువ కావడంతో మీడియా ముందు కొచ్చారు. ఈ విషయం బయటకు రావడంతో జిల్లాలోని మిగిలిన నేతలు మాట్లా డడం మొదలు పెట్టారు. చంద్ర బాబునాయుడు, లోకేష్ పట్టించు కోకుంటే పార్టీ పరిస్థితి దయ నీయ ంగా మారుతుం దని పార్టీ నేతలం టున్నారు. కందు కూరు నియోజక వర్గంలో ఎంఎల్ఎ ఇంటూరు నాగేశ్వ రరావు ఎన్నికల తరువాత సీనియర్ నేతలు దివి శివరాం, ఇంటూరు రాజేష్, పోతుల రామారావులను పూర్తిగా పక్కన పెట్టేశారని తెలుస్తోంది. వారి అనుచరులను పట్టించుకోకుండా ఆయన బంధువులు, ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలు ప్రోత్సహిస్తు న్నారనే విమర్శలు ఎదుర్కొం టున్నారు. ఉదయగిరి నియోజకవర్గం నుంచి పోటీచేసిన కాకర్ల సురేష్ అమెరికా నుంచి కొద్ది రోజుల క్రితం వచ్చారు. ఆయన పార్టీ టికెట్ దక్కించు కున్నారు. మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు ఎంత గొడవ చేసినా పార్టీ సర్దుబాటు చేసింది. గెలిచిన తరువాత పార్టీ సీనియర్ నేతలను పక్కన పెట్టి, తన బంధువులు, స్నేహితులు, వైసిపి నుంచి వచ్చిన నేతలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఎవరూ ఫోన్‌చేసినా కనీసం ఫోన్ తీసుకోవడం లేదని విమర్శలున్నాయి. ఆత్మకూరులో సీనియర్ నేత ఆనం రామ నారాయణరెడ్డి ఇద్దరు, ముగ్గురు తన అనుచరులను పక్కన పెట్టుకొని, వైసిపి నుంచి టిడిపిలోకి వచ్చిన నేత లను ప్రోత్సహిస్తున్నా, పార్టీ సీని యర్లను పక్కన పెట్టారనే ఆరోపణ లున్నాయి. ఆ ప్రాంతానికి చెందిన గూటూరు కన్నబాబు కనిపించకుండా పోయారు. కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అదే బాటలో కొనసాగుతున్నారు. ఇందుకూరు పేటకు కళ్యాణ్‌రెడ్డి, కోవూరుకు జెట్టి గోపిరెడ్డి, కొడవలూరుకు ముంగ మూరు శ్రీహరిరెడ్డి, విడవలూరుకు అడపాల మురళీరెడ్డి, బుచ్చికి అవినాష్‌రెడ్డి బాధ్యతలు చూస్తున్నట్లు తెలుస్తోంది. కోడూరు కమలాకర్‌రెడ్డి ఒకటి, రెండు మండలాలు చూస్తున్నట్టు సమాచారం. వీరు ఏది చెబితే అదే సాగుతుందని, పార్టీ నేతలకు కనీసం ప్రాధాన్యత దక్కడం లేదని వాపో తున్నారు. అంతా బాగుందని చెబు తున్నా కింద స్థాయిలో పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలు స్తోంది. నెల్లూరునగరంలో మంత్రి పి. నారాయణ ముగ్గురు నేతలకు పూర్తిగా వదిలేశారనే ఆరోపణ లున్నాయి. మిగిలిన పార్టీ సీనియర్లను పట్టించు కోవడం లేదంటున్నారు. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధ ర్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా వ్యవహ రిస్తున్నారు. అందరిని సంతృప్తి పరిచేలా రాజకీయాలు చేస్తున్నారు. టిడిపి నేతలకు తన కార్యాలయంలోనే బాధ్యతలు అప్పగించి నడిపిస్తున్నారు. అందరికీ ప్రాధాన్యత కల్పిస్తు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని తెలుస్తోంది. ఒకరిద్దరు బయటకు కనిపించినా పనులు మాత్రం అందరికీ చేసిపెడుతున్నారని ఆపార్టీ నేతలంటున్నారు. సీనియర్ నేత, పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఒక్కరే టిడిపిలోని సీనియర్ నేతలను వెంటపెట్టుకొని తిరుగుతున్నారు. వారికే తొలి ప్రాధాన్యతిస్తూ, జిల్లా నలుమూలల నుంచి వచ్చే నాయకులు, కార్యకర్తలకు పనులు చేసిపెడుతున్నారని తెలుస్తోంది. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎన్నికల్లో ఉన్న అంత ఉత్సాహం కనిపించడం లేదు. వ్యాపారాలు చూసుకుంటూ అప్పుడప్పుడు మాత్రమే జిల్లాకు వస్తున్నారు. అతి కొద్ది మందికి మాత్రమే అందుబాటులో ఉంటు న్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లాలో జరుగుతోన్న రాజకీయ పరిణ తులపై అధిష్టానం పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఇలాగే ఉంటే పార్టీ నేతలు, కార్యకర్తలు తిరగబడే పరిస్థితి వస్తుందని, చంద్రబాబు నాయుడు, లోకేష్ జోక్యం చేసుకొని పార్టీని కాపాడుకోవాలని ఆపార్టీలోని కొందరు నేతలంటున్నారు. ఏం జరుగుతుందో చూడాలి.

వరద బాధితులకు రూ.50వేలు ఆర్థిసాయం

ప్రజాశక్తి-కందుకూరు: విజయవాడ వరద బాధితుల సహాయార్థం కందుకూరు మండలం, పందలపాడు గ్రామానికి చెందిన రామాల కృష్ణారెడ్డి 50 వేల రూపాయల చెక్కును కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు సోమవారం అందించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కృష్ణారెడ్డి నాగేశ్వరరావును కలిసి చెక్కు అందజేశారు. ఎమ్మెల్యే కృష్ణా రెడ్డిని అభినందించారు.



చెక్కు అందజేస్తున్న దృశ్యం

ప్రత్యేక పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు కమిషనర్ కె అనూష సూచనల ప్రకారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ ద్వారా పారిశుధ్య సిబ్బందితో పడమట చాకలి పాలెం ఏరియా, పెద్ద శివాలయం ఏరియా, మసీదు ఏరియాలలో మురుగు కాలవలు శుభ్రం చేయించారు. చెత్త పోగులను ట్రాక్టర్ తో తీయించి దోమల లార్వా నిర్మూలనకు మందును స్ప్రేయించారు.

కంటైనర్ టెర్మినల్ తిరిగి ప్రారంభించాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కృష్ణపట్నం పోర్టు లో కంటైనర్ టెర్మినల్‌ను తిరిగి ప్రారంభించాలని సిఐ టీయు మండల కార్యదర్శి మారుబోయిన రాజా డిమాండ్ చేశారు. తోట పల్లిగూడూరు మం డలం, నరుకూరు సెంటర్ కామ్రేడ్ జక్కా వెంకయ్య స్మా రక సిఐటియు కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కం టైనర్ టర్మినల్ కై అనుమతులు, భూములుపొంది అక్కడ చే సేది బొగ్గు వ్యాపారమన్నారు. 755 ఎకరాలకు పైగా ఉప్పు రైతులు దానిమీద ఆధార పడ్డ కూ లీలు నేటికీ పరిహారం అందక ఎదు రుచూస్తు న్నారన్నారు.

ఈ నెల 22వ తేదీ సాయం త్రం 4 గంటలకు ముత్తుకూరు బస్టాండ్ దగ్గర జరిగే బహిరంగ సభకు వే లాదిగా కార్మికులు హాజరై కంటైన ర్ టర్మినల్ ను కాపా డుకునేందుకు ఐక్యం అవ్వాలని పిలుపుని చ్చా రు. కార్యక్రమంలో నరుకూ రు సెంటర్ ఆటో యూని యన్ కార్య దర్శి ఆరణి గోపి, రైల్వే గోసెట్ ముఠా వర్క ర్స్ యూనియన్ వేగూరు శంకరయ్య, అన్నం పరశురా మయ్య, ఊడా రమణయ్య, కుడముల మధ, రైల్వే గూ డ్స్ షెడ్ ముఠా వర్కర్స్ అ ధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యుఎఫ్ నినాదం 'ఐక్యతా పోరాటం'

ప్రజాశక్తి-నెల్లూరు: ఏ రంగానికి చెందిన కార్మికులైనా, ఏ యూనియన్‌కు చెందిన కార్మికులైనా అందరూ కలిసి ఐక్యతా పోరాటం చేయాలని చాటిచెప్పిన ఘనత ఒక్క ఎస డబ్ల్యుఎఫ్‌కు మాత్రమే దక్కుతుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ అన్నారు. సోమవారం నగరంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలోని ఎస్‌డబ్ల్యుఎఫ్ కార్యాలయం వద్ద ఎపిఎస్‌ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ స్థాపించి 45 వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 46వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యుఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆవిర్భవించి 45 సంవత్సరాలు పూర్తి చేసుకొని 46వ సంవత్సరంలో అడుగు పెడుతుందన్నారు. రక్తదాన శిబిరం నిర్వహిం చడం అభినందనీయమన్నారు. .అనంతరం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు షేక్ జిలానీబాషా మాట్లాడుతూ ఎస్‌డబ్ల్యుఎఫ్ 1979 సెప్టెంబరు 16న ఏర్పడిందన్నారు. నాటి నుంచి నేటి వరకు కార్మికుల పక్షాన నిలుస్తూ యూనియన్లు అన్నింటిని కలుపుకొని పోరాటం చేస్తు కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కీలక భూమికను పోషించిందన్నారు. ఐఆర్‌ను సాధించుకున్నా మన్నారు. అనంతరం ఎస్ డబ్ల్యుఎఫ్ నాయకులు పలువురు ప్రసంగించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సిపిఎం జాతీయ ప్రధానకార్యదర్శి సీతారం ఏచూరి చిత్రపటానికి పూల మాలలు వేసి ఆర్ టిసి ఎస్‌డ బ్ల్యుఎఫ్ యూనియన్ కార్మిక సోదరులు ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర నాయకులు కట్టా సుబ్రహ్మణ్యం, జిల్లా అధ్యక్షులు నంద్యాల రాజశేఖర్, జిల్లా కార్యదర్శి ఎ.కృష్ణయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి టి.దశరథ, జోనల్ కార్యదర్శి ఎస్‌కె ఖాజావల్లి, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణారావు, నెల్లూరు 1,2 డిపోల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

18న సీతారాం ఏచూరి సంస్మరణ సభ

-ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-నెల్లూరు : వామపక్ష ఉద్యమ కాంతిరేఖ, ఉత్తమ పార్లమెంటేరియన్, పోరాట యోధుడు సిపిఎం అఖిల భారత కార్యదర్శి సీతారం ఏచూరి సంస్మరణ (సంతాప) సభ ఈ నెల 18వ తేది సాయంత్రం 5 గంటలకు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి మూలం రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంతాప సభ కార్యక్రమం నగరంలోని అపోలో వైద్యశాల ఎదురుగా ఉన్న డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. తుది శ్వాస విడిచేంత వరకు ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేయడమే కాకుండా మరణించిన అనంతరం ప్రజా శ్రేయస్సుకోసం తన దేహాన్ని సైతం ఎయిమ్స్ వైద్యశాలకు సమర్పించిన ఆదర్శ నేత సీతారం ఏచూరి అన్నారు. ఈ కార్యక్రమానికి పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని ఉపన్యసించనున్నట్లు తెలిపారు. ఈ సంస్మరణ సభకు పార్టీలకతీతంగా నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, మేధావులు, ప్రజలు పాల్గొని ప్రజానేతకు ఘన నివాళి అర్పించాలని పిలుపు నిచ్చారు.

వరద బాధితులకు ఎపిజిఇఎ ఉద్యోగులు సహాయార్థం

ప్రజాశక్తి-నెల్లూరు: గత నెలలో కురిసిన భారీ వర్షాలకు విజయవాడ వరదనీరు చుట్టుముట్టిన విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో బుడమేరు ఉగ్రరూపం దాల్చడంతో అనేక ఇళ్లు ముంపునకు గురయ్యాయి. వరద నీటిలో చిక్కుకున్న బాధితులను కాపాడడంలోనూ, ఆపై వారి పునరావాస కార్యక్రమాలలోనూ రాత్రీ పగలూ విధులు నిర్వర్తించి బాధితులకు తమవంతు ఆపన్నహస్తం అందించిన జిల్లాకు చెందిన ప్రభుత్వోద్యోగులను ఏపిజిఈఏ అసోసియేషన్ జిల్లా కమిటీ అభినందించింది. వరద బాధితుల కోసం ప్రత్యేక విధులు విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లాలోని రెవెన్యూ, వైద్యఆరోగ్య, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర అన్ని శాఖల ఉద్యోగులను ఏపిజిఈఏ రాష్ట్ర సలహా సంఘం చైర్మన్ చొప్పా రవీంద్రబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. రమణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జి. శ్రీనివాసులు రెడ్డి, జిల్లా శాఖ హృదయపూర్వకంగా అభినందిస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. శాఖలవారీగా ప్రత్యేక విధులు ముగించుకుని వారివారి సాధారణ విధులకు హాజరుకానున్న జిల్లా ఉద్యోగులకు స్వాగతం చెబుతూ వా రికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

వరద బాధితుల కోసం మేము సైతం..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: వరదల్లో నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు మేము సైతం అంటూ అంగన్‌వాడీ (చిరు ఉద్యోగులు) కార్యకర్తలు ముందుకు వచ్చారు. "చిన్న ఉద్యోగులైన అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద మనసు" గురించి వివరాల్లోకి వెళితే...అంగన్‌వాడీ ఇందుకూరుపేట ప్రాజెక్టు పేడూరు సెక్టార్ టీపిగూడూరు మండలం, ముత్తుకూరు మండలం అంగన్వాడి యూనియన్ నుండి వరద బాధితులకు సహాయార్థంగా చీరలు, దుప్పట్లు, తీసుకొని విజయవాడకు సోమవారం బయలుదేరారు. అంగన్వాడి జిల్లా,ప్రాజెక్టు నాయకులు, సిఐటియు నాయకులు జిల్లా కార్యాలయం వద్ద జెండా ఊపి వాహనాన్ని పంపించారు. వరద బాధితులను ఆదుకొనేందుకు బయలు దేరిన వాహనానికి సిఐటీయు జిల్లా అధ్యక్షులు టీవీవి ప్రసాద్, ఇందుకూరుపేట ఆటో యూనియన్ అధ్యక్షులు దయాసాగర్ సెండ్ ఆఫ్ ఇచ్చారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి రెహానా బేగం, టీపి గూడూరుమండలం సిఐటీయు కార్యదర్శి, మారుబోయిన రాజా, ఎస్.కె మస్తానమ్మ, అనురాధ, కవిత, గిరిజ, పావని, మంజుల, కుమారి, సుగుణమ్మ, గీతాదేవి కే. పావని దళం విజయవాడ బయలుదేరి వెళ్లారు.



గణపతి లడ్డు వేలం రూ.2,00,116

ప్రజాశక్తి-వలేటివారిపాళెం: మండలంలోని కూనిపాలెం గ్రామంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని 9 రోజులుగా వేడుకలను కూనిపాలెం తూర్పు బజారు తెలుగు యువత వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణపతి నిమజ్జనం సందర్భంగా ఆదివారం రాత్రి గ్రామంలోని వినాయకుడి లడ్డూలకు వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో చివరకు ఘట్టమనేని మాల్యాద్రి - ఝాన్సీ దంపతులు రూ. 2,00,116/- (రెండు లక్షల నూట పదహారు రూపాయలు) లకు అత్యధిక వేలం పాట పాడి లడ్డు ను దక్కించుకున్నారు. ఇదే విగ్రహం వద్దనున్న 2 వ లడ్డు ను అనుమోలు సుధాకర్ - రాధ దంపతులు రూ 75వేలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కూనిపాలెం తూర్పు బజార్ తెలుగు యువత వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వేలం పాటదారులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం గణపతిని గ్రామ విధులలో ఊరేగించి కోలాహలంగా నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



లడ్డును దక్కించుకున్న దృశ్యం

డ్రాగన్ ఫ్రూట్స్ సాగు లాభదాయకం

ప్రజాశక్తి-నెల్లూరు: డ్రాగన్ ఫ్రూట్, ప్యాషన్ ఫ్రూట్ సాగు విధానాన్ని రాష్ట్ర ఉద్యానవన శాఖ డైరెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు పరిశీలించారు. సోమవారం రూరల్ మండలం చింతా రెడ్డి పాలెం గ్రామంలో వి.ధనుంజయ రెడ్డికి చెందిన రైతు పొలంలో వినూత్నంగా సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్, ప్యాషన్ ఫ్రూట్ పంటను ఆయన పరిశీలించారు. ఈ క్షేత్రంలో 9.23 ఎకరాల విస్తీర్ణంలో సేంద్రియ విధానంలో ఈ పంటను సాగు చేస్తూ ఎటువంటి మధ్యవర్తులు లేకుండా సొంత అవుట్లెట్ ద్వారా విక్రయించి రైతు లాభాన్ని పొందడం పట్ల రైతును డైరెక్టర్ శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సాగు విధానం ప్రయోగాత్మకంగా భిన్నమైన రీతిలో అనగా ఎకరా విస్తీర్ణంలో 7500 మొక్కలను నాటి కలుపు నివారణ ప్రత్యేకించి ట్రాక్టర్ తో సేద్యం చేయుటకు వీలుగా వరుసుకు వరుసకు మధ్య దూరం 11 అడుగులు ఉంచినట్లు రైతు చెప్పారు. ఎక్కడా సాగు చేయని విధంగా రాష్ట్రంలో తొలిసారిగా టు టైర్ సిస్టం అవలంభించడం ద్వారా రెట్టింపు ఫల సాయం పొందుతున్నట్లు రైతు వివరించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ప్యాషన్ ఫ్రూట్ వాణిజ్య సరళ రీతిలో సాగు చేపట్టినట్లు చెప్పారు.డైరెక్టర్ వెంట ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం వి.సుబ్బారెడ్డి, ఎడిహెచ్ శ్రీకాంత్ రెడ్డి, దీపిక, హెచ్ ఓ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డైరెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు

దళిత యువకులపై పోలీసుల తీరు అమానుషం

ప్రజాశక్తి-నెల్లూరు: నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలో దళిత కులానికి సంబంధించిన తమ కుటుంబ సభ్యులను అమానుషంగా కొట్టిన పోలీసులపై ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో వారు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ముత్తుకూరు దళిత వర్గానికి చెందిన ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన వారమని, విద్యార్థుల మధ్య ఏర్పడిన వివాదంలో తమ కుటుంబ సభ్యులైన అమావాస్య హరీష్, సందీప్ తో పాటు నలుగురిపై ముత్తుకూరు ఎస్‌ఐ విశ్వనాథరెడ్డి కానిస్టేబుల్ సుమన్ లు దారుణంగా కొట్టి గాయపరిచారన్నారు. తమ కుటుంబ సభ్యులను ముత్తుకూరు, వెంకటాచలం పోలీస్ స్టేషన్లో నిర్బంధం చేసి ఎఫ్‌ఐఆర్ లు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. దళిత నేత అంటూ చాట్ల వెంకటసుబ్బయ్య తన స్వలాభం కోసం పార్టీలు మారుతూ దళితులకు అన్యాయం జరిగితే ప్రశ్నించాల్సింది పోయి, తప్పు చేసిన వారికి వత్తాసు పలుకుతున్నారన్నారు. దళితులపై జరిగిన దాడిని తెలుసుకొని పరామర్శించేందుకు వెళ్లిన దళిత నాయకులైన కొప్పోలు రఘు, వదనాల వెంకటరమణను తప్పుపట్టే అర్హత చాట్ల వెంకటసుబ్బయ్యకు లేదన్నారు. ఈ వ్యవహారంపై విచారణ చేసి తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కలిసి ముత్తుకూరు, వెంకటాచలం పోలీస్ స్టేషన్లలో సిఐ, ఎస్‌ఐ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశామన్నారు. పోలీసుల దాడిలో తీవ్రంగా గాయపడి ఇంట్లో ఉన్న తమ కుటుంబ సభ్యులకు వెంటనే మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఈ ఘటనపై సమగ్రంగా విచారణ జరపాలని వారు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బాధిత మహిళ కుటుంబ సభ్యులైన అను, పద్మ, శారద తదితరులు పాల్గొన్నారు.

చూడి గేదెలు అదృశ్యం..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: ఒకటి కాదు..రెండు కాదు..ఏకంగా పదిహేను చూడు గేదెలు అదశ్యం అయ్యాయి. దాంతో గేదెల యజమాని ఆందోళన చెందుతున్నారు. వివరాల్లో వెళితే.. తోటపల్లి గూడూరు గ్రామంలోని డెయిరీ ఫార్మ్ కు చెందిన 15 చూడి పశువులు ఈ నెల 15వ తేదీ నుంచి కనిపించకుండా పోయాయి. రోజువారీగా మేపు కోసం ఈ గేదెలను చెరువు లోనికి తీసుకుని వెళ్లడం జరిగింది. చెరువులో మేస్తు న్న సమయంలో గేదెలు కనబడకుండా పోయాయి. గేదెలు కనిపించకుండా పోవడంతో డైరీ ఫామ్ యజమా ని ప్రేమ్ కుమార్ ఆందోళన చెందుతున్నారు. గేదెలు ఆ చూకి తెలిస్తే ఎస్.కె అహ్మద్ భాషా (గోపాల్ మిత్రుడు) ఫో న్ 9948882563, డైరీ ఫార్మర్ ఓనర్ పేరు ప్రేమ్ కు మార్ సెల్ ఫోన్ నెం బర్ 8885815550 లకు తెలపాల ని ఆయన విజ్ఞప్తి చేశారు. గేదెలను ఎవరైనా దొంగిలిం చుకొని వెళ్ళారా ? లేదా దారి తప్పిపోయాయా ? అనే ది తెలియాల్సి ఉంది.పది రోజుల క్రితం మా చర్ల వారిపాలెం కొందరు వ్యక్తులు మేకలను చోరీ చేస్తూ గ్రా మస్తుల చేతికి చిక్కారు. వీరిని గ్రామస్తులు పోలీసులకు అప్పగించారు. ఈ నేపథ్యంలో గేదెలు కనిపించ కుండా పోవడం గమనార్హం. ఏకంగా పదిహేను చూడు గేదెలు అదృశ్యమై సమాచారం పశువుల రైతులలో కల కాలన్ని సృష్టిస్తోంది. ఏదేమైనా గేదెలు కనిపించకుండా పోయిన ఈ ఘటన ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిం ది.



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి

సోమిరెడ్డిపై కాకాణి ఫైర్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి లేదని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆపార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల వచ్చిన వరదలు గురించి... సర్ ఆర్థర్ కాటన్ లెవల్‌లో ఖద్దర్ కాటన్ గా ఉన్న సోమిరెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. సోమిరెడ్డికి అతి తెలివి ఎక్కువని.. చంద్రబాబు విమర్శించినా ఇంకా మాట్లాడుతు న్నారన్నారు. జిల్లాలో పోస్టులు అమ్ముకోవడం, ఇసుకను అమ్ముకోవడం ఆయనకు ఏం తెలుసున న్నారు. ఆయన మంత్రిగా ఉన్న సమయంలో కొట్టుకు పోయిన పంబలేరు బ్రిడ్జిని నిర్మించలేక పోయారన్నారు. నాలుగు సార్లు నియోజకవర్గంలో ఓడిపోయిన సోమిరెడ్డికి.. జగన్మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదన్నారు. క్యాసెక్కులు, టిఎంసిలు గురించి మాట్లాడే ఆయన నెల్లూరు కాటన్‌గా బావిస్తున్నారన్నారు. వైసిపి పై ఉన్న అభిమానం కొద్ది బోట్లకు రంగులు వేసుకుంటే.. అవి వైసీపీ బోట్లు అవుతాయా అన్నారు. దీనిని రాజకీయం చేయడం సిగ్గుచేట న్నారు. నియోజకవర్గంలో సోమిరెడ్డి మిషన్లతో చేస్తున్న ఇసుక డ్రెడ్జింగ్ వల్ల సంగం బ్యారేజీకి భవిష్యత్తులో పెనుముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.

దళితులపై వివక్ష తగదు

ప్రజాశక్తి-నెల్లూరు : మరిపాడు మండలం, పొంగూరు గ్రామంలో వినాయక నిమజ్జనం ఊరేగింపులో భాగంగా ఖాళీగా వెళ్తున్న దళిత వర్గాలకు చెందిన వారి విగ్రహాన్ని గ్రామంలోకి రానీయకుండా పెత్తందారులు అడ్డుకోవడం దారుణమని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు శేషం సుదర్శన్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం పత్రికల్లో ఒక ప్రకటన విడుదల చేశారు. వివిధ సోషల్ మీడియాలో వచ్చిన కథనం మేరకు.. స్పందించిన ఆయన తహశీల్దార్‌తో ఫోన్లో మాట్లాడి ఈ నెల చివరి వారంలో పొంగూరు దళిత కాలనీలో పౌర హక్కుల గ్రామసభ ఏర్పాటు చేయాలని తద్వారా వివక్ష అంటరానితనం పై అవగాహన కల్పించే దిశగా అన్ని ప్రభుత్వశాఖల ద్వారా ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావతం కాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఈ విషయంపై తహశీల్దారు సానుకూలంగా స్పందించి త్వరలో గ్రామసభ, పౌర హక్కుల దినోత్సవం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళులు



పొదలకూరులో నివాళులర్పిస్తున్న చంద్ర రాజగోపాల్



నెల్లూరు రూరల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



నెల్లూరు నగరంలో నివాళులర్పిస్తున్న నాయకులు



ప్రజాశక్తి-పొదలకూరు

సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ ఆఫీసులో సీతారాం ఏచూరి సంతాప సభ జరిగింది. మొదటగా పార్టీ సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తర్వాత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, పొదలకూరు ఏరియా కమిటీ పార్టీ బాధ్యులు పెంచల నరసయ్యలు నివాళులు అర్పించారు. మండలంలో మండలంలో పలు గ్రామాలనుంచి వచ్చినటువంటి పార్టీ కార్యకర్తలందరూ పూలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ సీతారాం (72) సంవత్సరాల వయసులో చనిపోవడం బాధాకర మన్నారు. ఈ క్లిష్ట సమయంలో ఆయన సేవలు అందించాల్సిన టువంటి సమయంలో చనిపోవడం పార్టీకి కాకుండా యావత్ భారత్ ప్రజానీకానికి ప్రజాస్వామ్యానికి ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడిందన్నారు. భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి కాకుండా యావత్ భారత ప్రజానీకానికి తీరని లోటని, ఆయన ఆశయాన్ని కొనసాగించాలని చెప్పారు. పుల్లయ్య, పెంచల నరసయ్యలు ఆయనకు జోహార్లు అర్పిస్తూ ఆయన గురించి మాట్లాడారు. సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి బి. మనోహర్, పొదలకూరు పార్టీ నాయకులు గుడి మణి, ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులు, సిఐటియు కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రజాశక్తి-నెల్లూరు

సీతారాం ఏచూరికి సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య ఘన నివాళి అర్పించారు. సోమవారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని మూలపేట ,41 వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో గేట్ సెంటర్ (ఆటో స్టాండ్) వద్ద సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో సిఐటియు రూరల్ అధ్యక్ష , కార్యదర్శులు కొండ ప్రసాద్, కిన్నెర కుమార్, ఆటో యూనియన్ రూరల్ కార్యదర్శి సుధాకర్, డివైఎఫ్ఐ స్థానిక కమిటీ నాయకులు పవన్ ,శివ,సురేష్ రెడ్డి తదితరులు పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మూలపేట ప్రాంత సిపిఎం శాఖ కార్యదర్శి జయప్రకాష్ అధ్యక్షత వహించారు.

ఆర్‌టిసి హమాలీ వర్కర్స్ యూనియన్ శాఖ ఆధ్వర్యంలో

రూరల్ ఆర్‌టిసి హమాలి వర్కర్స్ యూనియన్ శాఖ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య. రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కొండ ప్రసాద్,రూరల్ కమిటీ సభ్యులు ఎం సుధాకర్, మల్లికార్జున్, శ్రీనివాసులు, కొండారెడ్డి, వెంకటేశ్వర్లు, పోల్ రెడ్డి పాల్గొన్నారు.

ఏసి నగర్ సెంటర్‌లో

స్థానిక ఏసి నగర్ సెంటర్‌లో సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి మున్సిపల్ కార్మికులు ఘన నివాళి అర్పించారు. సోమవారం సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యురాలు షేక్ మస్తాన్‌బీ ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నగరకమిటీ, మున్సిపల్ కార్మికుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.నాగేశ్వరరావు, కత్తి శ్రీనివాసులు, 15వ డివిజన్ కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, పి.సూర్యనారాయణ, పలువురు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



సిపిఎం శాఖా మహాసభ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

వలేటివారిపాలెం మండలం అంక భూపాలపురం గ్రామంలో సోమవారం సిపిఎం శాఖా మహాసభ ఎం.జక్రయ్య అధ్యక్షతన జరిగింది. తొలుత సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి సమావేశం సంతాపం తెలిపి జోహార్లు అర్పించింది. అనంతరం సిపిఎం మండల ఇన్‌ఛార్జ్ జివిబి కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు ఎంతో ఆసరాగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. కూలీలకు కనీస వేతనాలను లేకుండా చేస్తుందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి మాదాల రమణయ్య మాట్లాడుతూ గత మహాసభ అనంతకాలంలో ఈ మూడేళ్లగా మండలంలో రైతులకు, కార్మికులకు,దళితులకు, పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా సిపిఎం అండగా ఉందన్నారు. అనేక ఉద్యమాలు చేసిందనితెలిపారు. సిపిఎం కృషి ఫలితంగానే అంకబోపాలపురంలోని చింతమానుచేను భూములు 90 ఎకరాలు దళితులకు దక్కాయన్నారు. దళిత కాలనీ కి ఇబ్బందికరమైన డంపింగ్ యార్డ్ నిర్మాణం ఆపగలిగామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే కాలంలో మండలంలో బలమైన ఉద్యమాలను నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ శాఖ మహాసభలో వలేటివారిపాలెం పోకూరుశాఖల నూతన కార్యదర్శులుగామాదాల. రమణయ్య, దువ్వూరి జాన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సిపిఎం మండల నాయకులు దువ్వూరి జాన్, సాదు చెన్నకేశవులు,పర్రె. భాస్కర్ రావు,దార్ల మాధవరావు, ఎం లాజరు, ఎం ఆశీర్వాదం, కామినేని బ్రహ్మయ్య,నెలకూరి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహేష్ తల్లిదండ్రులు

మా బిడ్డ ఆచూకీ తెలపండి..

- వేడుకున్న తల్లిదండ్రులు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని అరుంధతీయపాలెంకు చెందిన గొడుపేరు మహేష్ (14) సంవత్సరాలు 11వ తేదీ సాయంత్రం 7 గంటల సమయం నుంచి కనపడడం లేదని, కావలి మొత్తం గాలించామని, ఎవరికైనా మా బిడ్డ ఆచూకీ తెలిస్తే తమ అడ్రస్‌కు తెలపగలరని మహేష్ తల్లిదండ్రులు గొడుపేరు చిన్నయ్య, శిరీష కన్నీరు మున్నీరయ్యారు. సోమవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో వారు మీడియా సమావేశం ఏర్పాటు మాట్లాడుతూ తమ కొడుకు గొడుపేరు మహేష్ (14) పట్టణంలోని కాకతీయ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడని తెలిపారు. 11వ తేదీ నుంచి కనబడడం లేదని, కావలి పట్టణం మొత్తం సందు, గొందులను కుటుంబ సభ్యులందరం కలిసి వెతికామని కానీ కనపడడం లేదని తల్లిదండ్రులు చిన్నయ్య, శిరీష వాపోయారు. కావలి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కూడా కంప్లైంట్ చేశామని పోలీసులు కూడా వారి ప్రయత్నాలు చేస్తున్నారని అయితే ఇంతవరకు ఆచూకీ లభ్యం కాలేదని తెలిపారు. ఎవరికైనా తమ బాబు ఫోటో చూసి ఎవరికైనా తారసపడితే తెలియజేయాలన్నారు. తమ అడ్రస్ కావలి పట్టణంలోని అరుంధతీయపాలెం, 8220661333, 6305385671 నెంబర్లకు ఫోన్ చేసి తెలపగలరని వేడుకున్నారు. కార్యక్రమంలో కుటుంబ లావణ్య లక్ష్మమ్మ పాల్గొన్నారు.



గొడుపేరు మహేష్



పట్టుబడిన ట్రాక్టర్‌లు

అక్రమార్కులకు ఎస్ఐ వార్నింగ్

- ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు
- మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను ఆత్మకూరు ఎస్ఐ షేక్ జిలాని పట్టుకున్నారు. ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న సమాచారంతో వాశిలి, బండారుపల్లి ప్రాంతాలలో దాడులు నిర్వహించి మూడు ట్రాక్టర్లను పట్టుకొని ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జిలాని విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా నిబంధనలకు వ్యతిరేకంగా ఇసుక రవాణా అక్రమంగా తరలిస్తే రాలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు తెలిస్తే తమకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. ఆత్మకూరు పరివాహక ప్రాంతంలో ఇసుక రవాణా తలెస్తునట్టు సమాచారం ఉంది దానిపై పూర్తిగా నిఘా ఉంచామని తెలిపారు. తాను ఆత్మకూరు ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్న 15 రోజులలో ఆరు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



మాజీ ఎంపిపి సుబ్బరాజు ఉత్తరక్రియలు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని చిలకలమర్రిలో వారి స్వగృహంలో మాజీ ఎంపిపి, జిల్లా టిడిపి సీనియర్ నాయకులు మునగపాటి సుబ్బరాజు ఉత్తర క్రియలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బరాజు చిత్రపటానికి మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మీనాయుడు, టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి మురళీ కన్నబాబు, టిడిపి నాయకులు ముద్దులూరు సంజీవరాజు, తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నంది మండలం వేణు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంగుపల్లి పెంచలరెడ్డి, టిడిపి నాయకులు మెట్టుకూరు కృష్ణారెడ్డి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు మునగపాటి సునీత సుబ్బరాజును పరామర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సుంకర వెంకటసుబ్బయ్య, జంజం నారాయణ, చల్లా నర్సారెడ్డి, గూడూరు శ్రీకాంత్ రెడ్డి, కత్తి పెంచలయ్య, జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఉదయగిరి రవి, ఆగ్నేష్ మల్టీపర్పస్ అధినేత కానకాల వెంకటరమణయ్య, ప్రభుత్వ అధికారులు, సుబ్బరాజు తదితరులున్నారు.

కుటుంబసభ్యులకు బీమా వర్తింపజేయాలి

ప్రజాశక్తి-కోవూరు

చంద్రన్న బీమా పథకాన్ని కుటుంబంలో అందరికీ వర్తింపజేయాలని టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కోవూరులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. దురదృష్టవశాత్తుతో కుటుంబం లో ఎవరైనా ఒక వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం విధిన పడకుండా, ఆ కుటుం బాన్ని అదుకొనేందుకు దేశంలోనే ఎక్కడా లేని విధంగా 2015వ సంవత్సరంలో నాటి ముఖ్యమంత్రి చంద్రన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ పథకం కింద ప్రమాదవశాత్తూ మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ.5లక్షలు, సహజ మరణా నికి రెండు లక్షలు పరిహారం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం వల్ల 2015 నుండి 2019 వరకూ లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం కలిగిందన్నారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఈ పథకాన్ని రెండు సంవత్సరాలు నిలిపి వేసి, తదుపరి ఈ పథకంలో అనేక మార్పులు చేసి, వైఎస్‌ఆర్ బీమా అని పేరు మార్చి మొత్తం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. 2019కు ముందు చంద్రన్న బీమా పథకం కింద కుటుంబంలోని 18 సంవత్సరాలు నిండిన వారందరికీ బీమా వర్తింపజేయగా,



మాట్లాడుతున్న చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి

వైఎస్‌ఆర్ బీమాలో కుటుంబంలో సంపాదించే వ్యక్తికి మాత్రమే అని కుటుంబానికి ఒక్కరికీ మాత్రమే బీమా వర్తింపజేశారు. దానివల్ల గత టిడిపి ప్రభుత్వ హయంలో చంద్రన్న బీమాలో 2.5 కోట్లమంది లబ్ధిదారులు ఉండగా, వైఎస్‌ఆర్ బీమాలో లబ్ధిదారులు సంఖ్య 1.22 కోట్లకు తగ్గించారన్నారు. అదేవిధంగా 18 సంవత్స రాల నుండి 50 సంవత్సరాల మధ్య వారు సహజ మరణం చేందుతే తెలుగుదేశం ప్రభుత్వం రెండు లక్షలు పరిహారం ఇవ్వగా, వైసిపి ప్రభుత్వం దానిని లక్ష రూపాయలకు తగ్గించిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రన్న బీమా పథకం కింద ఇచ్చే పరిహారాన్ని ఐదు లక్షల నుండి పది లక్షల రూపాయలకు పెంచుతామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. తను ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే సంబంధిత అధికారులతో చంద్రబాబు నాయుడు చంద్రన్న బీమా గురించి సమీక్ష చేసి, చంద్రన్న బీమా పరిహారాన్ని రూ.10 లక్షల రూపాయలకు పెంచాలని నిర్ణయించామన్నారు. చంద్రన్న బీమా పరిహారాన్ని పెంచాలని నిర్ణయించిన చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఉన్నవిధంగా కుటుంబసభ్యులు అందరికీ చంద్రన్న బీమా వర్తింప చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పంతంగి రాము, ఇంటూరు విజయ్, కలికి సత్యనారాయణ రెడ్డి, ఇందుపూరు మురళీకృష్ణారెడ్డి, గొల్లపాటి నరసింహ, మరుబోయిన వెంకటేశ్వర్లు, సజ్జ అశోక్, మహ్మద్, సన్నారం వెంకటేశ్వర్లు, ఖలీల్, తాళ్ళపాక లక్ష్మయ్య, వాహిద్, కాశీ భగవాన్, నజీర్, చల్లా సూర్య, పులా యశ్వంత్, పుల్లా కిరణ్, మనేపల్లి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కప్పరాల తిప్ప కూడలిలో సోమవారం కావలి రూరల్ సిఐ బి.పాపారావు ఆధ్వర్యంలో బిట్రగుంట ఎస్ఐ బొజ్జ పత్రాలు లేని వాహనాలు చలానాలు వేసి, హెల్మెట్ లేని వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ప్రసాదరావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని, సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం అని, అట్ల లేనిపక్షంలో చలానా వేసే సరిగా కట్టాలని, వాహనదారుడు వాహనాల పత్రాలు తీసుకుని రావాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న అధికారులు

మున్సిపాలిటీలో 120 ఎకరాలు కబ్జా

ప్రజాశక్తి-కావలి

కావలి మున్సిపాలిటీ పరిధిలో 120 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని, అందులో 70 ఎకరాలు పంట కాలువలు, గుంటలు, మరో 50ఎకరాలు ప్రభుత్వ భూమి అని మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, తహశీల్దారు శ్రావణ్‌కుమార్ తెలిపారు. సోమవారం కావలి మున్సిపల్ ఛాంబర్‌లో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇటీవల కావలిలో అనుమతి పొందిన 4 నుడా లేఅవుట్‌లు, అనేక అనదికార లే అవుట్‌లు వేసిన్నారని, సదరు లే అవుట్‌లను విచారించడానికి, రెవెన్యూ, మున్సిపల్ శాఖలు ప్రత్యేక బృందాల ద్వారా సర్వే చేసేందుకు ఆర్.డి.ఒ. ఏర్పాటు చేశారని తెలిపారు. తాము వెలికి తీసిన 120 ఎకరాలలో పంట కాలువలు, గుంటలుగా ఉన్న భూమిని వెలికి తీసి, వాటిని తిరిగి తవ్వించేందుకు పనులు చేస్తున్నామన్నారు. ఈ సర్వే ఇంకనూ కొనసాగుతున్నదని వారు తెలిపారు. దానికి సంబంధించి ఆర్.టి.ఐ. యాక్ట్ ద్వారా ఒకరు సమాచారం కోరగా, సదరు ఇచ్చిన సమాచారం అసంపూర్తిగా ఇవ్వబడినట్లు గుర్తించి, ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ విలేకరుల సమావేశం పెట్టినట్లు కమిషనర్, తహశీల్దార్లు తెలియజేశారు. 2019 నుండి 2024 వరకు ఏర్పడ్డ అనేక లేఅవుట్‌లపై గత కొద్దిరోజులుగా విచారణ కొనసాగుతుందన్నారు. మున్సిపాలిటీ రెవెన్యూ నీటిపారుదల శాఖ సంయుక్తంగా సర్వే చేపడుతున్నామన్నారు. ఇప్పటివరకు 70 ఎకరాల పంట కాలవలు గుంట పోరంబోకులు అసైన్మెంట్ భూములు గుర్తించామన్నారు. అక్రమ లేఅవుట్‌లపై సర్వే కొనసాగుతుందన్నారు. మొత్తం 120 ఎకరాల మేర ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైనట్లు అంచనా వేస్తున్నామని తెలియజేశారు.



డాక్టర్‌తో మాట్లాడుతున్న ఉద్యమ నాయకులు

ఉద్యమం ఉధృతం

ప్రజాశక్తి-ఉదయగిరి

జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నైతికతయే నిజమైన స్వేచ్ఛ ఉద్యమం దేశవ్యాప్తంగా మరింత ఉధృతమైందని నిర్వాహకులు తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ప్రయివేటు వైద్యులను కలిసి ఉద్యమ లక్ష్యాలను వివరించామన్నారు. వారు సానుకూలంగా స్పందించడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్ రుక్సానా, ఆమీరా, వసీమ, సమీరా, ఆసియా, సనా తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సాయిపేట వాసుల సాయం

ప్రజాశక్తి-కొండాపురం

కొండాపురం మండలం సాయిపేట పంచాయతీ అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో 250మంది వరద బాధితులకు నిత్యావసరాలు, దుస్తులు, బియ్యం, సరుకులు, దుస్తులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు చేతుల మీదుగా సింగ్‌నగర్ లోని పలు ప్రాంతాల్లో పంపిణీ చేశారు. ప్రజాశక్తి జర్నలిజం కళాశాల పూర్వ ప్రిన్సిపల్ ఉన్నం వెంకటేశ్వర్లు, నెల్లూరు జిల్లా సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు సూచనల మేరకు సాయిపేట పంచాయతీ అభివృద్ధి వేదిక, సామాజిక కార్యకర్త భీమిరెడ్డి అరుణ, తాటికొండ ప్రవీణ్, వల్లూరి వెంకటేశ్వర్లు, షేక్ మహబూబ్‌బాషా, కొండపాలి కొండయ్య, మరో పది మంది యువకులు (టిడిపి, వైసిపి) సాయిపేట పంచాయతీ పరిధి (ఐదు హెమ్లేట్స్)లోని ఇంటింటికీ తిరిగి డబ్బులు, బియ్యం, దుస్తులు విరాళాలుగా సేకరించారు. ఏడు కిలోల బియ్యం, కిలో నూనె, కిలో కందిపప్పు, అర కిలో చింతపండు, కిలో గోధుమపిండి ఇలా 11 రకాల సరుకులను కలిపి ఒక ప్యాక్‌గా, దుస్తులు మూడు రకాలుగా విభజించి బాధితులకు అందజేశారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.3లక్షల వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త భీమిరెడ్డి అరుణ మాట్లాడుతూ తమ పంచాయతీ పరిధిలో యువకులు, పెద్దలు ఇంటింటికీ తిరిగి సరుకులు, బియ్యం, డబ్బులు వసూలు చేసిన వాటిని తీసుకొచ్చి స్థానికంగా ఉన్న సిపిఎం నాయకుల ద్వారా వరద బాధితులకు అందజేయడం ఎంతో తృప్తినిచ్చింద న్నారు. గతంలో అనంతపురంలో వరదలు వచ్చిన సందర్భంలో తమ పంచాయతీ తరుపున దుప్పట్లు, వివిధ రకాల సరుకులు, టవల్స్, దోమ తెరలు పంపిణీ చేసినట్లు తెలిపారు.



సాయంచేస్తున్న సాయిపేట పంచాయతీ అభివృద్ధి వేదిక



ఎయిడ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని రామతీర్థం సచివాలయంలో సోమవారం ఎయిడ్స్ నియంత్రణ సంస్థ చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ స్కీమ్ ఆధ్వర్యంలో మీకు తెలుసా ప్రోగ్రాం నిర్వహించారు. హెచ్ఐవిపై సుప్రియ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఎయిడ్స్ నివారణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి సచివాలయ కార్యదర్శి సుమన్ సచివాలయ సిబ్బంది అంగన్‌వాడీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


రూ.20వేలు నగదు విరాళం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మృతి చెందిన ఇద్దరి కుటుంబ సభ్యులకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, నిత్యా అన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.10 వేలు వంతున మొత్తం రూ.20వేలు నగదును దాతృత్వం చేశారు. గత కొన్ని నెలలుగా ఆత్మకూరు పట్టణంలో మృతి చెందిన ప్రజలకు, వారి కర్మకాండల ప్రక్రియ కోసం నిత్యాన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు చేస్తున్న రూ.10వేలు ఆర్థిక సహాయం కార్యక్రమం పట్టణంలో నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. ఈ కుటుంబాలను పరోక్షంగా పరామర్శించిన నిత్యాన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి ఒక్కొక్కరికి రూ.10వేల వంతున మొత్తం రూ.20వేలు నగదును ట్రస్ట్ సభ్యుల ద్వారా దాతృత్వం చేశారు. ఈ సందర్భంగా కుటుంబాలకు తానెప్పుడూ అండగా ఉంటానని భరోసా కంచి పరమేశ్వర రెడ్డి కల్పించాడు. లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమకు రూ.10వేలు దాతృత్వం చేసిన నిత్య అన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతూ బతుకు జీవనం గడుపుతుంటే తానున్నానంటూ చేస్తున్న ఈ ఆర్థికసాయం ఇప్పుడున్న ఈ కష్టాల్లో తమకు ఎంత పెద్ద మొత్తమో అర్థమవుతుందని తెలిపారు. ఈ సహాయం తమ జీవితకాలం గుర్తుపెట్టుకుంటా మన్నారు. ఈ కష్టకాలంలో ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో డెత్ ఫ్రీజర్, కైలాస రథము, రూ.10వేల ఆర్థికసాయం అందించిన మీకు జీవితకాలం రుణపడి ఉంటామని కన్నీటి పర్వంతమయ్యారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు



విద్యుత్ లైన్‌తో పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని ముదివర్తి గ్రామం చెలికలలో 11కెవి విద్యుత్ లైన్ కిందికి వాలి ఉంది. దానివల్ల ప్రజలకు ప్రమాదం ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. విద్యుత్ లైన్ కిందికి ఉందని పలుమార్లు అధికారులకు చెప్పుకున్న తగిన చర్యలు చేపట్టలేదని స్థానికులు తెలుపుతున్నారు.



నులిపురుగుల నివారణ కార్యక్రమం

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం జరిగే నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారిని శివకల్పన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో 59 అంగన్‌వాడీ సెంటర్లు 59 గవర్నమెంట్ పాఠశాలలు 10 ప్రయివేటు పాఠశాలలు రెండు ప్రయివేటు జూనియర్ కళాశాలలు ఒకటి గవర్నమెంట్ జూనియర్ కళాశాల రెండు డిగ్రీ కళాశాలలో మాత్రలను ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు, మగ ఆరోగ్య సహాయకులు, అంగన్‌వాడీ సిబ్బంది ఈ మాత్రలను మధ్యాహ్న భోజన అనంతరం ప్రతి విద్యార్థికి మింగించటం జరుగుతుందని తెలియజేశారు. మండలంలో దాదాపు 9216 మందికి మాత్రలు మింగించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు.

ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి-కావలి

కావలి ఆర్‌టిసి డిపోలో సోమవారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్.డబ్ల్యు.ఎఫ్) 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లా డుతూ ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపో నూతన కమిటీ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యత్వం పెంచుకోవాలన్నారు. యూనియన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం రీజినల్ సెంటర్ నెల్లూరులో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో 10 మంది కావలి డిపో కమిటీ సభ్యులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ సీనియర్ నాయకులు వెంకయ్య, సెక్రటరీ సి.హెచ్. వెంకటేశ్వర్లు, కాలేషా, రోశయ్య, ఎం.ఎ. బేగ్, వలీ, ఎస్.కె.ఎం.బాషా, యు.సి.ఎం. రాజు, కె.ప్రసాద్, పులి శ్రీను, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.





ప్రభుత్వ నర్సులుగా గుర్తించాలని వినతి

ప్రజాశక్తి-కావలి

కావలి ప్రభుత్వ వైద్యశాలలో గత 15 సంవత్సరాలుగా స్టాఫ్ నర్సులుగా కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా చేయాలని కోరుతూ స్టాఫ్ నర్సులు సోమవారం కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డిని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఎంఎల్ఎ వారికి హామీ ఇచ్చారు.



పలుచోట్ల ముస్లిముల ర్యాలీ

ప్రజాశక్తి-కావలి

మహమ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా సోమవారం కావలి పట్టణంలోని జెండా చెట్టు వద్ద నుంచి ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీలో ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ నుంచి ఎన్‌టిఆర్ సర్కిల్ ఐకాన్ సెంటర్ వరకు ముస్లిం సోదరులతో కలిసి పాదయాత్రలో ఎంఎల్ఎ కావ్య పాల్గొని మాట్లాడుతూ దాతృత్వం, క్రమశిక్షణ, శాంతి, సోదర భావాలతో మనుగడ సాగించడం దైవత్వంతో సమానమన్నారు. దివ్య ఖురాన్ బోధనలతో మానవాళిని ప్రభావితం చేసి, సమాజాన్ని హింస, ద్వేషాల నుంచి విముక్తి చేసి, శాంతివైపు నడిపిన మహోన్నత వ్యక్తి మహమ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులం దరికీ "ఈద్ మిలాద్ - ఉన్ - నబీ" శుభాకాంక్షలు తెలిపారు. ఆయన చూపిన శాంతి, ఐక్యత, మానవతా మార్గాల నుంచి స్ఫూర్తిని పొందుదామని పేదలకు, నిస్సహాయులకు అండగా నిలుద్దామని ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు.



ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మహమ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా బుచ్చిరెడి పాలెం నగర పంచాయతీలో ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు ముస్లిములు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కొత్త బస్టాండ్ మసీదు సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు భక్తి గీతాలు పాడుతూ సోమవారం ర్యాలీ నిర్వహించారు. పోలీసులు శాంతిభద్రతలకు ఆటంకం కలగకుండా ముస్లిం సోదరులకు భద్రత ఏర్పాటు చేశారు. ర్యాలీ అనంతరం మసీదుకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ ప్రపంచంలో శాంతిపూర్వక మానవ సమాజాన్ని నెలకొల్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని తెలిపారు. ప్రవక్తకు చదవడం గానీ, రాయడం రాదని అయినా ఆయన సందేశాలు ప్రపంచాన్ని ప్రభావితం చేశాయని తెలిపారు. ప్రతిఒక్కరూ సాటివారిపై ప్రేమ, దయ కలిగి ఉన్నప్పుడే ఆయన కోరుకున్న శాంతియుత సమాజం నెలకొంటుందని, ఆ దిశగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణంలోని ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మీలాద్ నబీ పండుగ సందర్భంగా ఉదయగిరిలో ప్రవక్త మహమ్మద్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఖాదరీయా ఆస్తానాలో అధ్యక్షులు అహమద్ బాషా ఆధ్వర్యంలో నబి మహమ్మద్ అనుచరులు జన్మదిన కేకు కోసి, నినాదాలిచ్చి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ప్రవక్త పవిత్ర చిహ్నాలను ప్రదర్శించారు. ప్రవక్త గొప్పతనాన్ని చాటుతూ గీతాలాపన చేశారు. సందర్శకులకు ప్రసాదాలు పంచిపెట్టారు. ముందురోజు ఆ స్థానాల్లో జండా స్థాపించి అన్నదానం చేశారు. అనంతరం పుర వీధుల్లో జూలూస్ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ నాయకులు రియాజ్, ఎంపిటిసి మస్తానీ, ఎస్దాని, ఉప సర్పంచ్ ముర్తుజా, షాజహాన్, ఫర్దీన్ , జబివుల్లా, నజీర్ పాల్గొన్నారు.

